


# అద్దంలో నీ బొమ్మ · కిరణ్

సి. ఎల్. ఎస్. లో న్యూ అరైవల్స్ చూసుకుని రోడ్ క్రాస్ చేశాడ రావ్ స్వాగత్‌లో కాఫీ తాగుదామని. 'గోల్డెన్ థ్రెషోల్డ్' ముందు 'గుడ్ ఈవినింగ్ డాక్టర్ రావ్!' అన్న పలకరింపుతో ఆగి తలెత్తి "హలో" అన్నాడు అలవాటుగా, అప్రయత్నంగా. అంతే ఆ పలకరింపు తాలూకు వ్యక్తిని గుర్తు పట్టటం సాధ్యం కాలే దతనికి. ఎర్రని పెద్ద బొట్టు, మెరిసే కళ్ళు ఉన్న ఆమెని ఇంతకు ముందు చూసినట్లయితే ఉంది కానీ ఎవరో పోల్చుకో లేకపోయాడు. ముఖంలో ఆ భావాన్ని గ్రహించి నట్టుగా చిన్నగా నవ్వుతూ "ఇట్స్ మి. సుష్మశర్మ" అన్నది. తేరుకున్నాడు రావ్. రెండు ... క్రితమే ననుకుంటాను ఆలస్యంగా కాలేజిల ... తను. సాధారణంగా ముఖాముఖి చూడటం తనకు తానుగా మాట్లాడటం అలవాటు లేని రావ్ ఆమెని ఆందుకే ... లేకపోయాడు. షోల్డర్ బాగ్, చేతిలో ఏవో పాకెట్స్ ఉన్నాయి.

"షాపింగ్‌కి వచ్చారా?" అన్నాడు తనూ నవ్వుతూ.

తనతోపాటు ముందుకు నడుస్తూ అవునండీ. అక్కా వాళ్ళ బాబు పుట్టిన రోజు రేపు. వాడి కని

లాటరీ వారలకు
ఆంధ్రప్రభ - దిన పత్రిక
చదవండి







ఏవో తీసుకుందామని వచ్చాను" అన్నది తన షాపింగ్‌కి కారణంకూడా చెప్పేస్తూ సుషమ.

"కొంచెం పుల్లారెడ్డికివెళ్ళి వచ్చేద్దాం. వస్తారా?" మళ్ళీ రోడ్ క్రాస్ చేసేందుకు ఫుట్‌పాత్ దిగుతూ అన్నది తను. చాలా ఫ్రీగా ఎంతో పరిచయ మున్నట్లు హాయిగా మాట్లాడుతూంది ఆమె.

తనకి చాలా మంది స్త్రీలతో పరిచయ ముంది. అయితే ఆ పరిచయాలు చాలా పాతవి. అంతేకాకుండా సోషల్ స్టేటస్ విషయంలోనూ, వ్యక్తిగతమైన అభిజాత్యం కారణంగానూ రావ్‌కి చిన్నవారితో స్నేహం లేదనే చెప్పాలి. ఒక హైటీనేజి అమ్మాయి అందునా తన స్టూడెంట్ మొదటి సంభాషణ లోనే తనతో అంతస్వేచ్ఛగా మాట్లాడటం ఆశ్చర్యాన్ని కలిగించింది రావ్‌కి. పుల్లారెడ్డిలో పర్చేజింగ్స్ అయిన తరవాత ఆబిడ్స్ సెంటర్ చేరగానే అడిగాడు రావ్ సుషమని "మీరు ఏటు పోవాలి?" అంటూ.

తన దారి ఆమె దారీ వేరు వేరు. 'ఒక్కణ్నే కాఫీకి పోయేకంటే కంపెనీ ఉంటే మేలు కదూ' అనుకుని. . ." సరే, కాఫీ తాగి విడిపోదాం" అన్నాడు నవ్వుతూ. ఆమె అంగీకారంగా తల వూపగానే క్వాలిటీకి దారి తీశాడు రావ్.

• •

"ఒక గురువుగారి దగ్గరికి తండ్రి కొడుకుని తీసుకుని వచ్చాడు వందనాలు ఆశీర్వచనాలు పూర్తి అయ్యాయి. వెళ్ళటానికి లేచారు తండ్రీ కొడుకు. రేపటి నుంచి అబ్బాయిని పంపు. 'గీత' మొదలు పెడుతున్నాను అన్నారు గురువుగారు.

ఆశ్చర్యపోయిన తండ్రి 'స్వామీ! జీవితంలోకి అడుగు పెట్టబోతున్న పసివాడు. . . వాడికి 'గీత' ఏమిటి? తల పండిన నా లాటి వాడికి గానీ. . .' అన్నాడు.

'పిచ్చి వాడా! నీకు కాదు వాడికే అవసరం. జీవితంలో ఎలా నడవాలో తెలుసుకునేందుకు' అన్నారు స్వామీజీ నవ్వుతూ.

ఫిలాసఫీ జీవితం నుండి పలాయనం కాదు జీవితంలోకి ప్రయాణం.' రెండు గంటలుగా సాగిన లెక్చరర్ ముగిస్తూ ఎవరో సందేహానికి సమాధానంగా బుల్లి కథ చెప్పాడు రావ్. స్మార్ట్‌గా ఉన్నా, స్పష్టంగా సున్నితంగా మనసుకు తాకే విధంగా సాగే రావ్ లెక్చర్స్‌ని ఎంతో శ్రద్ధగా వింటారు విద్యార్థులు. ముఖ్యంగా ఏ టాపిక్ అయినా అవి ఎంతో కుతూహలం కలిగిస్తూ ఉంటాయి. అతడి వివరణ ఫిలాసఫీ జీవితంతో సంధానం చేసే తీరూ బాగుంటాయి. అదే అతడికి ఒక మంచి లెక్చరర్‌గా పేరు తెచ్చి పెట్టాయి. క్లాస్ బయటయినా, ఎంత డిగ్నిఫైడ్‌గా ఉన్నా అప్రోచ్ అయితే ఎంతో ఫ్రెండ్లీగా మాట్లాడే అతడంటే విద్యార్థులకు అభిమానం. పైగా అతడు యువకుడే కావటం వారికి ధైర్యంగా ఉండేది.

రీడింగ్ రూమ్‌లో కూర్చుని రావ్ గురించి అతడు జీవితం పట్ల వెలిబుచ్చుతూ ఉండే అభిప్రాయాల గురించి ఆలోచిస్తూంది సుషమ చేతిలో ఉన్న మేగజీన్‌ని అలాగే ఉంచుకుని. జీవితాన్ని గురించి ఏవో అభిప్రాయా లున్నా ఎంతో చదివినా ఈ కొద్ది సంవత్సరాల జీవితంలో ఎందుకు పొరబాట్లు చేసిందో అర్థం కాలేదు సుషమకి. లాజికల్‌గ

ఆలోచించ లేకపోయావా, తప్పుగ అంచనా వేశావా అని తరిచి చూసుకో సాగింది. ఆమెకి భాస్కర్ గుర్తుకు వచ్చాడు. అతడి మాటలు, అతడితో షికారులూ గుర్తు వచ్చాయి. అంతలోనే ఆమె ముఖం మ్లానమైంది. భాస్కర్‌ని ప్రేమించటం తన బలహీనత అనుకుంటూ దిగాలుగా కూర్చుండి పోయింది రావ్‌ని చూడాలని, అతడితో మాట్లాడా లని అనిపించింది ఆమెకి. మాగజైన్లన్నీ పడేసి బయటకు నడిచింది.

రావ్ చెప్పినట్లు ఫిలాసఫీ జీవితాన్ని అర్థవంతం చేసుకునేందుకేనా? మరి అందరూ చెప్పే ఈ వైరాగ్యం, నిర్లిప్తత ఎందుకని? ఆలోచిస్తూనే డిపార్ట్‌మెంట్‌కి వెళ్ళింది సుషమ. బయటకు రాబో తున్నాడు రావ్. ఎదురు వెళ్ళి విష్ చేసింది.

"ఇంటికి వెళుతున్నాను. పనేమైనా ఉందా?" అని ప్రశ్నిస్తూనే కదిలాడు రావ్. అతడితోపాటు నడుస్తూ చివరికి తన సందేహాన్ని వెలిబుచ్చింది సుషమ.

"డజ్ ది స్టడీ ఆఫ్ ఫిలాసఫీ లీడ్ టు ఎనీథింగ్ లైక్ వైరాగ్య?"

"నో. యాబ్‌సొల్యూట్లీ నాట్" అన్నాడు టక్కున రావ్. కొంచెం ఆగి "ఒక విధంగా చూస్తే తాత్విక చింతన మనిషిని మనోజ్ఞాన వికాసవంతుణ్ణి చేస్తుందనిపిస్తుంది. అయితే నిజంగా బుద్ధిమంతుడైన వాడు చేసే పని మనిషిగా తన అంతస్తుని పెంచుకోవటమే. మానవ ధర్మంగా నీ పని నువ్వు చేయాలి. ధర్మార్థ కామ మోక్షాల్ని కాదని ఏ మనిషీ మడి కట్టుకు మూల కూర్చోవటం లేదు. నీ జీవితాన్ని నువ్వు జీవించటమే తత్వ రహస్యం. తాత్విక చింతన మనిషిని వైరాగ్యం లోకి దింపదు. అది అతడికి సహనానికి నిర్లిప్తతని అలవరుస్తుంది. పుట్టిన ప్రతి ప్రాణీ మరణించటం సహజం. ఈ విషయం బుద్ధి ఉన్న ప్రతి వాడికీ తెలుసు. అయినా ఆప్తులో ఆత్మీయులో పోయినప్పుడు ఘొల్లుమంటారు. సహజమే. అయితే దుఃఖాన్ని మనసు కట్టుకోక పోవటము జీవితంలో మళ్ళీ మామూలుగా సాగటము ఇది ఫిలాసఫీ కాదా? సుషమా! మన జీవితాలే తాత్విక గ్రంథాలు. ఆప్తులు పోతే కన్నీరయినా కార్చని వాడిని గొప్ప తాత్వికుడని ఏడ్చిన వాడు మామూలు మనిషని మన పిచ్చితనం కొద్దీ అనుకుంటాం. మనిషికి రెండు స్థాయిలుంటాయి, సుషమా! ప్రతి వాడికీ ఉండే బలహీనతలతో, మానవ సహజమైన ప్రవృత్తితో ఉండే స్థాయి ఒకటి. రెండు, జీవిత రహస్యం 'జీవితాన్ని ఎలా ఎదురవుతుందో అలాగే రిసీవ్ చేసుకోవటం' అని తెలిసి నిర్లిప్తంగా, ఉన్నతంగా ఆలోచించ గలగటం. ఈ రెండు స్థాయిల మధ్య అసంపూర్ణ జ్ఞానం కలిగిన మనం ఊగిసలాడుతుంటాం. అప్‌సెట్ అవుతుంటాం". కొంచెం ఆగి "ఫిలాసఫీని వేరుగా చూడకూడదు. మన జీవితాల్లో ఒక భాగం అది. ఇట్స్ ఎ పార్ట్ ఆఫ్ లైఫ్." స్కూటర్ తీసుకు రాకపోవటంతో ఆటో కోసం చూశాడు రావ్. ఒక్కటీ లేదు. ముందుకు పోయి బస్ స్టాప్‌లో నిలబడ్డాడు. "వైరాగ్యం జీవితం నుండి పలాయనం. అయితే అది మనం అనుకునే ఫిలాసఫీ కాబోదు. ఫిలాసఫీ మనిషిని ఉన్నతమైన మనిషిగా మలచే స్థితి.

# దైవం

ప్రేమను
పూర్తిగా విశ్వసించకుంటే
నీ పేరు చెప్పి
దూరకుంటా.
విశ్వంలో
సుందరమైన దేవంటే
నీ శైవ కేలు చూపి
మిన్నకుంటా.

-గోవిందరాజు
రామకృష్ణరావు

చివరికి తన వివరణని ఆపు జేశాడు రావ్. మదిలోని విశేషాలు అన్నీ మరచిపోయి రావ్ మాటల్నే వింటూంది సుషమ.

అతడితోపాటు నడుస్తూ. "థాంక్యూ సర్" అన్నది తృప్తిగా. "ఇట్స్ ఆల్‌రైట్" అంటూనే ఎదురుగా వచ్చిన బస్ ఎక్కేశాడు రావ్.

* * *

సనత్‌నగర్‌లో ఉన్న ఒక ఫ్రెండ్ ఇంటికి వెళ్ళి వస్తున్నాడు రావ్. ఎర్రమంజిల్ కాలనీ దగ్గర బస్ కోసం వెయిట్ చేస్తూ కనిపించింది సుషమ. బస్‌స్టాప్‌ల దగ్గర పరిచయస్తుల్ని చూడగానే అప్రయత్నంగా ఆగే స్కూటర్ సుషమ ముందు ఆగి పోయింది. రావ్‌ని చూడగానే సంతోషంగా విష్ చేసి— "సమయానికి వచ్చారు. గంట నుండి వెయిట్ చేస్తున్నా నిక్కడ" అన్నది సుషమ.

"రండి" అంటూ ఆహ్వానించాడు రావ్.

రయాల్స్ ముందు స్కూటర్ దిగి, "అర్జంట్ పని లేనిదే లేకపోతే ఈ సాయంత్రం నాకు కంపెనీ ఇవ్వరాదా డా. రావ్?" అన్నది సుషమ. ఆమె చూపుల్లోని అభ్యర్థనని సాధారణంగా ఎప్పుడూ అర్జంటు పనులుండని ఒంటరి మనిషి రావ్ కాదన లేకపోయాడు. మాట్లాడకుండ స్కూటర్ పార్క్ చేసి వచ్చిన రావ్‌ని చూస్తూ "థాంక్యూ డాక్టర్ రావ్" అన్నది సుషమ ఆనందంగా. సమాధానంగా నవ్వుతూ లోపలికి దారి తీశాడు రావ్.

లేటెస్ట్ మోడల్స్ అన్నీ వెతికి సెలెక్ట్ చేస్తున్న సుషమ ఓపికని మెచ్చుకున్నాడు రావ్ మనసులోనే. ఆమె టేస్ట్‌నీ అభినందించాడు. అక్క కొడుకు కని, కూతురు కని ఏవో జెర్కిన్స్, సూట్స్ కొన్నది సుషమ, సెలెక్షన్‌లో రావ్ అభిప్రాయాలనుకూడా ఆహ్వానిస్తూ. "పేక్ చేయండి" అని చెప్పి వెనక్కు తిరిగిన సుషమని చూస్తూ—"అయిపోయిందా?" అన్నాడు రావ్.

"ఊహూ. . ." అంటూ నవ్వింది సుషమ. "మీరు కాదన నంటే మీకో బుల్లి గిఫ్ట్ ఇస్తాను ఈ రోజు" అన్నది.

"ఏమిటో అది. . .?"


టైస్ ఉన్న కౌంటర్ వైపు దారి తీస్తూ "ఇలా రండి" అంటూ పిలిచింది సుషమ.

"భలేవారే. . . అదేం పని. . . డబ్బు లెక్కు వున్నాయేమిటి? వద్దు. . ." అంటూ వారించ బోయాడు రావ్.

"నిజంగానే డబ్బు లెక్కువగా ఉన్నాయి ఇప్పుడు . . ." నవ్వింది సుషమ.

"నిన్న స్కాలర్‌షిప్ డబ్బు అందింది. అందుకే ఇవన్నీను. మీరు కాదనకండి. ఇక్కడ ఫ్రెండ్‌గా వెల్‌విషర్‌గా మీరొక్కరు కనిపిస్తున్నారు నాకు. నా సంతోషంలో మీకూ వాటా. . ." నెమ్మదిగా చెప్పిన సుషమని కాదనే ధైర్యం చేయలేక పోయాడు రావ్.

ఆమె గొంతులోని మెలాంకలిక్ నోట్‌ని అర్థం



డా॥ పి.వి.కె.రావ్, B.A.



సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్-వైద్యాచార్య)
వివాహము వాయిదా వేయ
నవసరము లేదు దురభ్యాస
ములవలన కలిగిన నరముల
బలహీనత, సుఖవ్యాధులకు
ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా కూడ
చికిత్స కలదు ...

రావూస్ క్లినిక్,

SUVARNA

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

ఉచితం! ఉచితం!!
తెల్ల మచ్చలు
మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి, మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగ వివరాలు వ్రాసి ఉచితంగా ఒక ప్యాకెట్టు మందు పొందండి.
LALIT AYURVEDIC
PHARMACY (AW)
P.O KATRI SARAI (GAYA)

మంచి పుస్తకాలు
1. జీవితరహస్యాలు:- దివ్యకామసూత్రాలు. రూ. 5
2. యువతి:- దాంపత్యరహస్యాలు. రూ. 5
3. సంతానము:- గర్భనిరోధ మార్గాలు. రూ. 5
4. చేతిపసులు:- సంపాదన మార్గాలు. రూ. 5
5. అద్భుతహాస్యకథలు:- నవ్వటానికి. రూ. 5
6. రసికస్త్రీయకథలు:- శృంగార హాస్యం. రూ. 5
7. మీ స్వప్నఫలితాలు:- స్వప్నాలడిక్షనరీ. రూ. 5
8. మానసికశక్తులు:- అన్నీ అన్నివివరాలతో. రూ. 5
9. మంత్రశక్తి:- వివిధసాధనరహస్యాలు. రూ. 5
10. ఏడుర్వైద్యవిధానాలు:- అన్నిరోగాలకువిధమందులు. రూ. 16
11. ఆహారవైద్యము:- ప్రకృతి ఆహారమార్గాలు. రూ. 10
12. మూలికావైద్యము:- అందరికీతెలిసినమొక్కలతో. రూ. 10
13. దైవదర్శిని:- బాధలవిముక్తికిదైవరహస్యాలు. రూ. 10
14. వ్యవహారదర్శిని:- నిత్యవ్యవహారవిధానబోధిని. రూ. 10
రూ. 20 ఆపై విలువ ఆర్డర్లకు వి.పి. పోస్టుఖర్చు ఉచితం అంతకన్నా తక్కువ ఆర్డర్లకు పోస్టేజి రూ. 4 అదనం
దేశసేవ ప్రచురణాలు
5/3 ఆర్.టి. పంజాగుట్టకాలని, హైదరాబాదు-4


చేసుకున్న అతడు—"ఆల్ రైట్ యువర్ విల్" అన్నాడు, ఇంకేమీ పొడిగించకుండ.

అవీ ఇవీ అన్నీ తిరగేసి చివరికో జోడియక్ టై సెలెక్ట్ చేసింది. "మీ మెరూన్ కలర్ సూట్‌కి మాచ్ అవుతుంది" అంటూ. తన ఫ్రెండ్స్ అంటూ అంటూంటారు జోక్‌గా "టైస్ సెలెక్షన్ రాదు నీకు అంటూ. సుషమ తన సంత కీన్‌గ అబ్జర్వ్ చేస్తోందా?" థాంక్యూ సుమా, థాంక్యూ వెరీమచ్" అన్నాడు మనస్ఫూర్తిగా.

*   *   *

చెప్పినట్లుగ నాలుగున్నరకి సరోవర్ ముందు ఆటో దిగింది సుషమ, ఆదివారం నాడు. ఎదురు వచ్చి రిసీవ్ చేసుకున్నాడు రావ్. మెరూన్ కలర్ సూట్, తను తీసిన టైతో టీవిగా వున్న రావ్‌ని కనులారా చూసింది సుషమ. తను తెచ్చిన రోజ్‌ని అతడి కోటుకు అమరుస్తూ, "మెనీ హాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే' అని అభినందించింది. చెప్పరాని తన కృతజ్ఞతని "థాంక్స్" అంటూ ఒక్క ముక్కలో ఇమిడ్చే ప్రయత్నం చేశాడు రావ్.

వాతావరణం చల్లబడిపోవడంతో ఇద్దరూ ముందు లాన్‌లోనే కూర్చున్నారు. "ఇంకెవరూ రాలే?" ప్రశ్నించింది సుషమ కూర్చుంటూ.

"ఎవర్ని పిలిచానని వస్తారు?" నవ్వుతూ అన్నాడు రావ్ తనూ కూర్చుంటూ.

"వెకేషన్‌కి స్టాఫు ఇంచుమించు అందరూ ఎటో అటు పోయారు. ఇంకా ఇతర ఫ్రెండ్స్ నా ఆహ్వానాన్ని ఒబ్లైజ్ చేసేటంతటి తీరిక ఉండదు వారికి. అందుకే ఎవర్నీ పిలవలేదు. నిజానికి ప్రతి ఏటా బర్త్‌డే పార్టీ చేసే అలవాటు నాకు లేదు ..."

సుషమ కళ్ళల్లోకి చూసి నవ్వాడు రావ్. 'అయితే ఈ యీవినింగ్ నాతో స్పెండ్ చేయటానికే పిలిచారన్న మాట' అనుకుంది సుషమ.

సుషమ "మీ ఇష్టం — ఏ దయినా ఆర్డర్ చేయండి— లైట్‌గ" అనటంతో మెనూ కార్డ్ తిరగేసి ఇద్దరికి తనే ఆర్డర్ చేశాడు రావ్.

"ఎలా అయితే ఫస్ట్ యియర్ అయిపోయింది. ఎలా వుంది మీకు స్టడీస్?" రావ్ కుతూహలంగ అడిగాడు.

"చదువు బానే ఉంది. ఐతే చదువుకుంటుంటే బ్రతుకులో కొంచెం ప్రశాంతి దొరుకుతుం దనుకున్న నాకు నిరాశే మిగిలింది."

"ఏం అలా అంటారు. యూనివర్శిటీ వాతావరణం మీకు నచ్చలేదా?"

నవ్వింది సుషమ.

"చిన్నతనం నుండి కొంచెం స్వేచ్ఛగానే పెరిగాను నేను. ఆ స్వేచ్ఛే నన్ను పదిమందితో కలిసి సంతోషం పంచుకునే అలవాటు చేసింది. కానీ ఇక్కడ నాతోపాటు కలిసి తిరిగేవారు, మాట్లాడేవారు, కబుర్లాడేవారు, మనసు విప్పి చెప్పేవారు ఎవరున్నారు? మీకు తెలిదేమో ఒక అరుణ తప్ప నాతో ఎవరూ సరిగా మాట్లాడనే మాటాడరు. నేనంటే చులకన ... డైవోర్సీని కదా ..." రావ్ మొఖంలోకి చూసి నవ్వి ... "మొగుణ్ణొదిలేసిందని నవ్వుకుంటారు" అన్నది.

రావ్‌కి ఏం మాట్లాడాలో తోచలేదు. 'ఎప్పుడూ నవ్వుతూ ఉండే సుషమ వెనుక ఇంత చీకటి ఉందా?' అనుకున్నాడు.

సుషమే మళ్ళీ అందుకున్నది — "వీళ్ళ మీద నాకు కోపం రాదు సుమండీ. మాకు ఇంట్లోనూ ఈగలమోతే. నేనో బర్డెన్‌గ తయారయ్యాననీ అన్నకి చిరాకు — తనతోపాటే లక్ష్మి వదిన. సరళకి —మా చెల్లి—దాని పెళ్ళికి నా కథ ఒక డ్రాబాక్ అని అసహ్యం. అమ్మ సరేసరి. తన ఖర్మ కొద్దీ పుట్టానని రోజుకో వందసార్లయినా తల బాదుకుంటుంది. ఇప్పుడు నయంగానీ మా అక్క ఉన్నట్లయితే రోజుకో భయంకరమైన సీన్ క్రియేట్ అయేది. ఇప్పుడు లేదు లెండి. స్టేట్స్ పోయింది వాళ్ళాయన దగ్గరికి. ఇప్పుడా ఇంట్లో 'పిన్నీ' అంటూ నన్నంటి పెట్టుకుని తిరిగే దాని పిల్లలే నాకు కొంచెం మనశ్శాంతి." చాలా మామూలుగ చెప్పేస్తోంది సుషమ. బేరర్ తెచ్చిన కట్‌లెట్‌ని టేస్ట్ చేస్తూ, "నేనింకా ఆ ఇంట్లో ఎందుకుంటున్నానో తెలుసా రావ్‌గారూ?"

రావ్ ముఖంలోకి చూస్తూ ప్రశ్నించింది సుషమ. పలుచని ఈవినింగ్ గ్లాసెస్ లోంచి ఆమె కళ్ళు మెరుస్తున్నాయి. మళ్ళీ తనే మొదలు పెట్టింది. "డాడీకోసం, తనకి నేనంటే చాలా ఇష్టం. పెద్దవాళ్ళిద్దరి కంటే బాగా చిన్నదాన్నేమో తన దగ్గర నాక్కే చనువు. డాడీది మంచి టేస్ట్. మంచి బుక్స్ అన్నీ తన దగ్గరే చదివాను నేను. పాలిటిక్స్ గురించి— పిక్చర్ గురించే కాదు మా ముందు నిలిచిన ప్రతి విషయాన్నీ చర్చించే వాళ్ళం. నాకు స్వేచ్ఛనిచ్చినా—నన్నో వ్యక్తిగా తీర్చి దిద్దింది డాడీయే. భాస్కర్‌ని పెళ్ళిచేసుకుంటానని ముందు తనకే చెప్పాను. డాడీ నా ఇష్టాన్ని కాదనలేదు. పెళ్ళయింది — రోజులూ బాగానే గడుస్తున్నాయి. సంతోషమంతా నా గుండెల్లోనే ఉందనుకున్న సమయంలో మాసివ్ హార్ట్ ఎటాక్ డాడీని బలితీసుకుంది. ఏడ్చానుగానీ— డాడీ లేకపోవటం ఎంత లోటో తెలుసుకోలేక పోయాను అప్పుడు.

నేను మళ్ళీ ఇంటికి తిరిగి వచ్చి ... "డాడీ! యామ్ ఐ రాంగ్?" అంటే 'నో మై డెల్, డోన్ట్ వర్రీ — ఇట్స్ ఆల్‌రైట్' అని గుండెకు హత్తుకొనే వారు డాడీ. నాకు తెలుసు. బట్ ఐ హావ్ లాస్ట్ హిమ్ ... లాస్ట్ హిమ్ ఫరెవర్ ... మై ఫ్రెండ్ ... మై గురూ ... మై డాడ్ ..." బరువెక్కుతోన్న సుషమ గొంతు ఆవి చేతిపై సున్నితంగా తట్టాడు రావ్, కన్‌సోలింగా. గ్లాసెస్ తీసి కళ్ళు తుడుచుకుంది సుషమ.

"ఎంతటి చిరాకులోనూ, బాధలోనూ డాడీ జ్ఞాపకాలున్నన్ని పొదారుస్తాయి. తన అభిరుచినీ, అపురూపత్వాన్నీ తనలో దాచుకున్న ఆ ఇంటిని అందుకే వదల్లేను నేను. బయట ప్రపంచంలో కాలు పెడితే ఒంటరితనం నన్ను ముంచేస్తుంది. అందుకే ఆ ఇంట్లోనే ఉండిపోయాను" బేరర్ ముందుంచిన ట్రీ ఇన్ ఒన్‌ని రెలిష్ చేస్తూ, టాన్సి లైట్‌గ బాధపడతావు. వద్దమ్మా' అన్నా డాడీతో పోట్లాడి ఇదే ఐస్‌క్రీమ్ తినేదాన్ని" హాయిగా నవ్వేస్తూ అన్నది. సుషమ. సాయంత్రపు నీ రెండు ఆమె ముఖంపై కదులుతూ మెరుస్తోంది.

నెమ్మదిగా చీకట్లు ముసురుకుంటున్నాయి.

రావ్ అభిప్రాయం విన్న సుషమ అవాక్కయింది. అతడి ఉద్దేశంలో లోపం ఎన్నేందుకు ఏమీలేదు. పై పెచ్చు అతడి ఉన్నత భావాలని అభినందించ వలసిందే. వివాహం పట్ల తనకి విముఖత లేకున్నా ఇప్పట్లో తన కంటూ ఒక మనిషి తోడు కావాలని ఎంతగా కోరుకున్నా సుషమ మనసు అంగీకరించటం లేదు. రావ్‌ని వివాహం చేసుకోవడమా అని కాక అసలు మళ్ళీ వివాహం చేసుకోవటమా అని సందిగ్ధంలో పడింది. భాస్కర్‌ని ఎంతగా ప్రేమించింది. . . జీవితం గురించి ఎన్ని సుందరమైన కలలు కన్నది. చివరికి ఏం జరిగింది? ... సుషమకి ధైర్యం చాలలేదు. ఇలా ప్రశాంతతతో నడుస్తున్న బతుక్కి ఇంకో 'చాన్స్' ఇచ్చి చూసే సాహసం చేయలేక పోతూంది.

టాంక్‌బండ్ మీద లైట్లు వెలిగాయి. సుషమ చాలా సేపటికి "ఐయామ్ సారీ డాక్టర్ రావ్" అన్నది.

• • •

'సుషమకి టైఫాయిడ్' అరుణ అందించిన వార్త—'మిమ్మల్ని అడిగింది'.

సుషమకి టైఫాయిడ్ అయితే తన కేమిటి? తన కేం పట్టింది?

ఛీ, మొగుణ్ణొదిలేసిన సుషమని. . .

అందరూ చులకనగా చూసే సుషమని. . .

తనని కాదన్న సుషమని. . .

తనంత వాడు అడిగితే నిక్కి పోయి మొగుణ్ణొదిలేసిన సుషమని. . .

తను పలకరించాలా? ఊహూ. . . అనుకున్నాడు రావ్.

పది మందీ ఏమనుకుంటారు? అంత ఫ్రెండ్లీగ ఉండి ఇప్పుడు ముఖమైనా చూడకపోడె ఏదో ఏడిపి కొట్టిందని ముఖం మీద నవ్వరూ? ఏదో కనబడి వస్తే పోలే. . . అనీ అనుకున్నాడు రావ్.

'ఫర్ ఎ క్విక్ రికవరీ' అంటూ బొకె అందించి నప్పుడు సుషమ చూపులోని ఆనందాన్ని. . .

బాస్కెట్ నిండా ఫ్రూట్స్ చూసి 'ఎందు కివన్నీ' అని కొచ్చుకున్న ఆమె చూపులోని ఆప్యాయతనీ . . .

'అన్నయ్య రాలేదు మీరు వచ్చారు' అన్న ఆమె చూపులోని అభిమానాన్నీ. . .

'మళ్ళీ వస్తారు కదూ' అన్న ఆమె చూపులోని అభ్యర్థననీ. . .

చూసిన రావ్ ఎంత హీనంగా ఆలోచించాను. . . ఇంత చదువు చదివి . . . సంస్కారవంతుణ్ణని ముసుగు కప్పుకుని. . .' అని బాధ పడ్డాడు.

'ఆమె అభిప్రాయాలు ఆమె కుంటాయి. నన్ను కాదందని. . . అందుకు. . . ఆమెని నీచంగా వూహించటం తప్పు కదా. . .' అని విచారించాడు.

'ఇంకెప్పుడూ ఇలా దిగజారి పోకూడదు. . . అని ఏర్మానించుకున్నాడు.

• • •

'మా తమ్ముడు ట్రాన్స్‌ఫరై వస్తున్నాడు మీరు ఖాళీ చేయాలో' అని ఇలు గలాయన చెవి నిల్లు కట్టుకు పోటంతో ఇక తప్పదని వెతికి వెతికి చివరికి ఎర్రమంజిల్ కాలనీలో రెండు గదులు

# కొత్త కబుర్లు

## నీరుగారిపోయే మొక్కలు

బాధలు మనిషికి గాక మాను కుంటాయా? అని మనల్ని మనం ఓదార్చుకుంటూ మరో పక్క మొక్కల్ని కించపరుస్తుంటాం.

మనలాగ మొక్కలు తమ బాధలను మనకు చెప్పకపోవచ్చు. కాని అందరికీ తెలిసేటట్లుగా దుఃఖాశ్రువులను మాత్రం విడుస్తాయి. ఒక్కోసారి మరీ 'నీరుగారి పోతాయి' గూడా.

చలికాలంలో తెల్లవారు జామున చూస్తే రామములగ, కంద, కొన్ని రకాల గడ్డిమొక్కల ఆకుల చివర, అంచుల చుట్టూ నీటి బొట్లను చూడవచ్చు. అయితే ఇలాంటి నీటి బిందువులు కొన్ని మొక్కల మీద మంచు వల్ల గూడా ఏర్పడవచ్చు. వాటికి, వీటికి చాల భేదం ఉంది. మంచుతో సంబంధం లేకుండా తమంతట తామే నీటి బిందువులను 'టప టప' నేల రాల్చే మొక్కలు కనీసం మూడు వందల రకా లున్నాయి. వాటి కన్నీటి గాథ ఏమిటో చూద్దాం.

సాధారణంగా మొక్కలు తమకు కావలసిన దానికంటే ఎక్కువ పరిమాణంలో నీటిని నేలనుంచి పీల్చుకుంటాయి. వాతావరణం పొడిగా ఉన్నప్పుడు ఈ నీరు ఆకుల ద్వారా ఆవిరై పోతుంది. దీనినే 'బాష్పోత్సేకమ'ని అంటారు. ఆకుల చుట్టూ వాతావరణంలో నీటి ఆవిరి—అంటే తేమ ఎక్కువగా ఉంటే మొక్కల నుంచి నీరు త్వరగా ఆవిరై బయటకు పోలేదు. ఆకుల లోపల ఉపయోగం లేక, బయటకు నీటి ఆవిరిలా పోలేక, మధ్యే మార్గంలో చిన్న చిన్న బొట్లుగా నెమ్మదిగా ఆకుల మీదకు చేరుతాయి. ఈ నీరు చిన్న బొట్ల నుంచి ఉగ్గిన్నెడు దాకా ఉండ వచ్చు.

ఈ విధంగా నీళ్ళు ఆకులపైకి రావడాన్ని 'గట్టేషను' అంటారు. దీనికి తోడ్పడే ఆకులలో ఉండే భాగాన్ని 'నీటి పత్ర రంధ్రా'లని పిలుస్తారు. కొంచెం వివరంగా చూద్దాం.

వేళ్ళు నీటిని గ్రహిస్తాయి. అక్కడ నుంచి నీళ్ళు మొక్కలోని వివిధ భాగాలకు 'జైలం' అనబడే ప్రత్యేక కణ సముదాయం ద్వారా సరఫరా చేయబడుతుంది. అవసరాని కంటే (వేరే విధంగా ఉపయోగ పడ్డా) ఎక్కువగా పీల్చుకోబడిన నీరంతా చివరకు ఆకులలోని వివిధ కణాల మధ్య గల ఖాళీ ప్రదేశాలలో నిండిపోతుంది. వాతావరణం పొడిగా, అనుకూలంగా ఉంటే ఆ నీరంతా బాష్పోత్సేకం వల్ల బయటకు పోయి ఉండేది. కాని బయటగూడా తేమ ఎక్కువగా ఉండటం చేత ఆకులలోని నీరు బయటకు పోలేక అక్కడే నిలిచి పోతుంది. ఇలా నిలిచిపోయిన నీరు 'డ్రెయినేజి' సమస్యను కలిగిస్తుంది. దీని పరిష్కారానికి నీటి పత్ర రంధ్రాలు తోడ్పడతాయి. ఈ రంధ్రాల ద్వారా క్రమక్రమంగా ఆకులలో ఉండే నీరు ఆకు ఉపరితలానికి వస్తుంది.

ఇలా బయటికి వచ్చి నీటిలా కనిపించేది నీరేనా, లేక మరేదైనానా?

సాధారణంగా కంద ఆకులమీద వచ్చేది నీరే. అయితే మిగిలిన మొక్కల్లో కనిపించే 'నీటి బొట్ల'లో కొద్దిపాటి లవణం, చక్కెర ఉంటాయి. ఒక్కొక్కసారి ఆకుల మీద చేరిన నీరు ఆవిరైపోగా, ఆ నీటిలో ఉన్న లవణం మాత్రం మిగిలిపోయి, ఆకు అంచులమీద తెల్లటి అంచు ఏర్పడుతుంది.

-కొత్త శేషాద్రి శేఖరం

పోర్షన్‌ని సంపాదించ గలిగాడు రావ్. అంతా బాగుంది కానీ ఎటొచ్చీ తను వెళ్ళే దారి సుషమ వాళ్ళ ఇంటి ముందు నుండీ కావటం బావగా ఉంది రావ్‌కి. ఇల్లు దగ్గరే కావటంతో సుషమ తరచూ అతడికి కనపడుతూంది. సహించలేక పోతున్నాడు రావ్.

డబుల్ టైఫాయిడ్ వలన అటూ ఇటూ చేసి ఒక నెల పైగా క్లాసెస్ అటెండ్ కాలేక పోయింది సుషమ. కొన్ని టాపిక్సు కష్టంగాఉన్నాయి. పరీక్షలా దగ్గిరికి వస్తున్నాయి. చివరికి సుషమే రావ్ సాయం కోరింది. 'తీరిక ఉన్నప్పుడు ఈవెనింగ్స్ కొన్ని టాపిక్స్ డిస్కస్ చేస్తారా?'

చీ, మొగుణ్ణొదిలేసిన ఈ ఆడదాని గురించి. .

అందరూ చులకనగా చూసే దాన్ని గురించి. .

తనని కాదన్న సుషమ గురించి. . .

తనంత వాడు అడిగితే నిక్కుపోయి మొగుణ్ణొదిలేసిన సుషమ గురించి. . . తను ప్రత్యేకం ఇంటరెస్ట్ సబ్జెక్ట్ డిస్కస్ చేయాలా? ఉహూ. . . అనుకున్నాడు రావ్.

క్లాస్ స్టూడెంట్. . . ఇంటరెస్ట్ కొద్దీ అడిగినప్పుడు కాదనటం టీచర్‌గా తగదు. . . అనీ అనుకున్నాడు. తనూ థరోగ బుక్సు చదివి ఫాలో అవుతున్న సుషమ చురుకుదనాన్ని. . .

డిస్కషన్స్‌లో చక్కని అవగాహనతో పాల్గొంటున్న సుషమ సునిశితత్వాన్ని. . .

ప్రతి టాపికులోనూ ఉత్సాహంగా ముందుకు పోతున్న సుషమ ఇన్టరెస్ట్‌నీ. . .

గమనించిన రావ్ 'ఎంత హీనంగా ఆలోచించాను . . . ఇంత చదువు చదివి. . . సంస్కారవంతుణ్ణని ముసుగు కప్పుకుని. . .' అని బాధ పడ్డాడు.

'ఆమె అభిప్రాయాలు ఆమె కుంటాయి. . . నన్ను కాదందని. . . అందుకు ఆమెని నీచంగా వూహించటం తప్పుకదా. . .' అని విచారించాడు. 'ఇంకెప్పుడూ ఇలా దిగజారి పోకూడదు. . అని తీర్మానించుకున్నాడు.

* * *

". . . ఇంట్లో గొడవ భరించలేక నా కాళ్ళమీద నేను నిలబడాలని ఎప్పటినుండో ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాను. ఎన్నో టెస్ట్సు, ఇంటర్‌వ్యూస్ అయ్యాయి. ఈ బాంక్ ఇంటర్‌వ్యూ వచ్చింది ఇప్పుడు. మీ బాబాయిగారు ఆర్. ఎమ్. గ ఉన్నా రన్నారు గదూ. అడక్కూడదని తెలిసినా అడుగుతున్నాను. నా కేస్ రికమెండ్ చేయండి, డాక్టర్ రావ్. ఈ ఉద్యోగమే వస్తే నా జీవితం కుదుట బడినట్లే. పరీక్షలూ అయిపోయాయి గదా. మళ్ళీ ఖాళీగా కూర్చుంటే పిచ్చెక్కించేస్తారు మా వాళ్ళు. . ." చెబుతూంది సుషమ.

చీ, ఈ మొగుణ్ణొదిలేసిన ఆడదానికి ...

అందరూ చులకనగా చూసే దీనికి ...

తనని కాదన్న సుషమకి ...

తనంతవాడు అడిగితే నిక్కుపోయిన దానికి ...

తను సహాయం చేయాలా? ఉహూ ... అనుకున్నాడు రావ్.

పోనీ, నోరు తెరిచి అడిగింది. ఎందుకని ఎన్ని చేయటంలేదు. ఒకఉత్తరం ముక్కరాస్తే పోలే ... అనీ అనుకున్నాడు.

'అబ్బే ... కుదరదు ... వద్దు' అంటూ ఏదో వంకతో తప్పించుకో బోయినా వీల్లేదని పట్టుబట్టి తాకి తీసుకు వచ్చింది. సుషమ రావ్‌ని. రగావ్ గార్డెన్‌లో కూర్చున్న తరవాత స్వీట్‌కి ఆర్డరిచ్చి ... వచ్చిన తరవాత ...

"డాక్టర్ రావ్ 'సుష్మాశర్మ, ఆఫీసర్, స్టేట్ బాంక్" ... అన్నది కేవలం నో కల నిన్నటిదాకా .. మీ కారణంగా ఈ రోజు నే నో బాంక్ ఆఫీసర్ నయ్యాను. గంటన్నర క్రితమే ఆర్డర్స్ అందు కున్నాను. తయారయి ముందుగా మీ దగ్గరకే వచ్చాను. ముందుగా మీకే చెబుతున్నాను. నా సంతోషం పంచుకుంటారని ఇక్కడ దాకా తీసు కొచ్చాను నిజంగా మీ సహాయానికి మీకెలా థాంక్స్ చెప్పుకోవాలో తెలీటం లేదు " ఆనందంగా సంరంభంగా గలగలా చెప్పిన సుషమ మాటలని ఆశ్చర్యంగా వింటూ ఉండిపోయాడు రావ్. "ఏమిటలా ఉండిపోయారు నో... సై డోన్ట్ యూ కంగ్రాచులేట్ మి ఫస్ట్..." నవ్వుతూ చేయి అందించిన సుషమ చూపుల్ని తప్పించుకుంటూ...

తన మాట పైనే బొంబాయికి కూడ సుషమని ఏ కంపెనీ చేశాడు రావ్. విశాలంగా ఒక చోట కూర్చుంటూ రావుని ఆహ్వానించింది సుషమ. మాట్లాడకుండా దీరంగా మిండ్‌నీ...ఆ పోగనీ చూస్తూ కూర్చున్నాడు రావ్.

"డాక్టర్ రావ్! లాస్ట్ సెప్టెంబర్ ఇద్దరం ఇక్కడికి వచ్చాం గుర్తుందా?

"రావ్ మాట్లాడలేదు. అవునన్నట్లు తల వూపాడు. సుషమ ఆగలేదు...

"పెళ్ళి చేసుకుందామన్నారు. నేను ఒప్పుకోలేదు..." కొంచెం ఆగింది సుషమ.

"ఎందుకో తెలుసాండి, భాస్కర్‌తో నా అనుభవం మర్చిపోలేక టయగాను. ఇట్ వజ్ టోటల్లీ మన్ వెమ్ సైడ్" మనసు చితికి చిందర వందరగ ఉన్న బతుకులో ఇంకోసారి ధైర్యం చేయలేక పోయాను. మీరంటే గౌరవం ఉన్నా... భాస్కర్‌ని నమ్మి దెబ్బ తిన్న నేను ఇంకోసారి.... నమ్మకాన్ని ఉంచలేక పోయాను. అందుకే వద్దన్నాను"


నెమ్మదిగా చెబుతోంది సుషమ. "కానీ మీ మంచితనం, ఔన్నత్యం నే నీవేళ గుర్తించ గలుగుతున్నాను. నేను కాదన్నా మీరు నాపై ఎంతో అభిమానం చూపారు. ఎప్పుడూ నాతో అనుచితంగా ప్రవర్తించలేదు. నా టైఫాయిడ్‌లో మీరు చూపిన ఆదరం, నా కోసం ప్రత్యేకం టాపిక్సు తీసుకున్నప్పుడు మీ మంచితనం — ఎప్పుడూ నాకు తగిన సలహాలిస్తూ మీరు చేసిన ఉపకారం— ఇంతేందుకు నాకు క్లాస్ రావటానికి మూడు వంతులు మీ కోచింగ్ కారణమని నా నమ్మకం చివరికి ఈ జాబ్! అన్నీ మీరు నాకిచ్చినవిస్ట్ నిజానికి" చెప్పటం ఆపింది సుషమ. బిల్డింగ్ లైట్స్ వెలిగాయి. రావ్ ఇంకా దీరంగా చూస్తూనే ఉన్నాడు.

"డాక్టర్ రావ్! పిలిచింది సుషమ. ఆమెవైపు తిరిగాడు. "మళ్ళీ సెప్టెంబర్ వచ్చింది. ఈరోజు మళ్ళీ మీరు ఆ ప్రశ్నే వేస్తే ఈ రోజు నా వాదవను." రావ్ కళ్ళల్లోకి చూసి తలవంచుకుంది సుషమ ఆమెనే చూస్తూ కూర్చున్నాడు రావ్ చాలా సేపు. తరవాతలేచి స్కూటర్ స్టార్ట్ చేశాడ పిలియను సీట్‌పై కూర్చుంది సుషమ.

సుషమ ఇంటి ముందు ఆగాడు రావ్. దిగినిలుచుంది సుషమ. ఆమె ముఖం లోకి సూటిగా చూస్తూ అన్నాడు రావ్"మీరు అనుకున్నంత ఉన్నతుణ్ణి కాను సుషమా నేను. భర్తగా మీకు తగ్గినవాణ్ణి కాను. ఆ ఐడియా డ్రాప్ చేసు కోండి. భవిష్యత్తు ఇప్పుడు మీ చేతుల్లో ఉంది దాన్ని అందంగా తీర్చి దిద్దుకోండి. ఒక ఫ్రెండ్‌గ. ఈరోజు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలందిస్తున్నాను ఆల్ ది బెస్ట్..." సుషమ చేతినందుకుని హాండ్ షేక్ చేశాడు. "ఓ. కె. బై" స్కూటర్ స్టార్ట్ అయింది. చేయి వూపుతూ ఉండిపోయింది సుషమ.

* * *

లాక్ తీసి, లైటు వేశాడు రావ్. గది మధ్యలో నిలబడ్డాడు ఒక్కక్షణం... టేబుల్ దగ్గరికి వెళ్ళి పుస్తకాల మధ్యన పలిగిపోతున్న వో కాగితాన్ని తీశాడు. ఒక్కసారి చూశాడు 'డియర్ అంకుల్'... అని ప్రారంభమయిన ఆడి ఒక లేఖ. ముక్కలు చేసి డస్ట్‌బిన్‌లో పారేశాడు రావ్. తాను మంచంపై వాలిపోయాడు. ★

బ్రాంచి: 26, హార్బర్ రోడ్, మద్రాసు—17

